
# మోడీ విద్వేష రాజకీయాలను తిరస్కరించండి. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య.

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయ న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం: మోడీ ప్రభుత్వం అధికారంలోకి కొనసాగడానికి మత ద్వేష, విభజన రాజకీయాలను ఉపయోగిస్తుందని ఇటువంటి విద్వేష రాజకీయాలను శ్రామిక ప్రజలు, తిరస్కరించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణం సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద గురువారం మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు ఆధ్వర్యంలో సిపిఐ సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు అధ్యక్షతన జరిగింది.ఈ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ మోడీ, అమిత్ షా లు దేశంలో ఉన్న ఖనిజ సంపదతో నిండిన అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించాలనే రహస్య అజెండాతో ఆపరేషన్ కలర్ నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్న ఛత్తీస్గడ్, జార?ండ్, ఒడిస్సా వంటి ప్రాంతాలలో అడవులను బహుళ జాతి సంస్థలకు అప్పగించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మావోయిస్టుల అణిచివేత వెనుక కార్పొరేట్ ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు.2026 లోపు నక్సలిజన్ని నిర్మూలిస్తామన్న గడువు కోసమా..? లేక ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకా.. అని ప్రశ్నించారు. మావోయిస్టుల అణిచివేత పేరుతో చట్టాన్ని రక్షించాల్సిన వ్యవస్థలే అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను యదేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఎన్కౌంటర్ల పేరుతో హత్యలకు పాల్పడుతుంటే దేశ పౌరులకు రక్షణ ఎక్కడ అని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం నేరస్తులకు ఎర్ర తివాచీ పరుస్తూ మరోవైపు తరతరాలుగా దోపిడీకి గురైన గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న వామపక్షాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్యమా అని ప్రభుత్వాలను నిలదీశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం మూలాలపైనే దాడి చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నా మోడీకి చీమకుట్టినట్లయినా లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను విస్మరించిందన్నారు. ప్రజల సమస్యలు, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం,నివాసం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి, మెరుగైన వేతనాలు, సామాజిక భద్రత, వంటి ప్రయోజనాలను కల్పించడంలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ళ ప్రయాణం ఒక అపూర్వ పోరాట గాథ అన్నారు. 1925లో ప్రజా సమస్యలను అజెండాతో ఏర్పాటైన సిపిఐ రైతులు,వ్యవసాయ కూలీలు, మహిళలు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం దేశవ్యాప్తంగా భూస్వామి అణిచివేతకు వ్యతిరేకంగా, కార్మికుల కనీస వేతనాల కోసం, రైతు రుణమాఫీల కోసం, మహిళా స్వేచ్ఛ, భద్రత, యువతకు ఉద్యోగ అవకాశాల కోసం సిపిఐ నడిపిన పోరాటాలు భారత రాజ్యాంగ విలువలను బలపరిచాయని తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవాలను ఘనంగా విజయవంతం చేయడానికి సిపిఐ సభ్యులు, సానుభూతిపరులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. చతిస్గడ్ నుండి ఒరిస్సా వరకు ఉన్న అటవీ ప్రాంతాలలో చెట్లని తీసివేసి కేంద్ర మంత్రి అమిత్ షా అంబానీ ఆదాని వంటి కార్పొరేట్ శక్తులకు విలువైన ఖనిజ సంపదను కట్టిపెట్టడం కోసం అటవీ ప్రాంతాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. నక్సల్స్ ఎన్కౌంటర్ పేరుతో అమాయకులైన గిరిజనుల ప్రాణాలు తీసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమికోసం భుక్తి కోసం పేదవాడి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. మావోయిస్టులంతా ఒక్కటై తుపాకులను వదిలి సిపిఐ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వారి సౌలభ్యం కోసం పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి లక్క లక్ష్మణరావు, పట్టణ కార్యదర్శి ఎస్.కె.బాజీ, దగాని సుబ్బారావు చింతలపూడి దుర్గారావు,వై. సతీష్,పులపాకుల దుర్గారావు, వామిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :27.11.2025 న దోర్నాల మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతున్నా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని స్వర్ణంద్ర ఏ 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథం లో భాగంగా రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో కార్యాచరణ మన రాష్ట్రం అమలు చేస్తుంది.1.నీటి భద్రత 2.డిమాండ్ ఆధారిత పంటలు 3.అగ్రిటెక్ 4.ఫుడ్ ప్రాసెసింగ్ 5.ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు వివరించడం జరిగింది.అలాగే భూసారా పరీక్షలు ఆధారంగా ఎరువుల యాజమాన్యం, పచ్చి రొట్ట ఎరువులు, ప్రకృతి వ్యవసాయం,వ్యవసాయ యంత్రికరణ పథకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు రెవిన్యూ అధికారి, గ్రామ పశు సంవర్ధక సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబుని పరామర్శించిన కంభం విజయ రాజు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):





ఏలూరు జిల్లా లింగపాలెం మండలం చింతలపూడి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి కంభం విజయరాజు లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో మాజి ఏ ఎం సి చైర్మన్ మందలపు సాయిబాబు కి ఆరోగ్యరీత్యా బాగోలేనందువలన అయన గృహాన్నిదర్శించి అయన యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు తరువాత అదే గ్రానికి చెందిన రాంబాబు ఇటీవల అక్రమ కేసులు నుండి విడుదలయ్యారు వారి కుటుంబాన్ని దర్సించి వారికీ మనో ధైర్యాన్ని ఇచ్చి పార్టీ తరుపున అందరికి అండగా ఉంటా మని భరోసా కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతరావు సీనియర్ నాయకులు ముసునూరి వెంకటేశ్వరావు, లింగపాలెం మండలం యూత్ విభాగం అధ్యక్షులు చిధరాల ప్రసాద్ మరియు సర్పంచ్ పొదిల ప్రసాద్ గారు మాజి సొసైటీ చైర్మన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలి

ఎమ్మెల్యే రోషన్ కుమార్


ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలో ని జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా తయారుచేసిన విజయ కేతనం పుస్తకాన్ని శాసన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కూడా ప్రణాళిక బద్ధంగా చదువుకొని ప్రతి ఒక్కరు మంచి మార్కులతో రాణించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. మీకోసం మన విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ మీకు అందించే యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు అలాగే. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల కొరత లేకుండా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. మీరందరూ చదువులో రాణించాలని తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం రుచి భేషుగ్గా ఉంది ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విజయకేతనం పుస్తక ఆవిష్కరణ తర్వాత విద్యార్థులకు వడ్డించే భోజనం సిద్ధమవుటంతో వెంటనే శాసనసభ్యులు కిచెన్ షెడ్యూల్లోకి వెళ్లి శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం యొక్క వంట తీరు రుచి అలాగే అక్కడ వంట షెడ్డు యొక్క పరిశుభ్రత వంట చేసే వారి పనితీరు ఏ విధంగా ఉంది అనేది పరిశీలించడానికి వెళ్ళిన శాసనసభ్యులు అక్కడ ఉన్న పరిస్థితులు చూసి చాలా సంతోషపడ్డారు అలాగే మధ్యాహ్న భోజనాన్ని తాను కూడా తిని సంతృప్తి వ్యక్తం చేశారు వంట చేసిన వారిని ప్రశంసించారు ,రైస్ క్వాలిటీ ,కూరల రుచి చాలా చక్కగా ఉందని, అలాగే ఎప్పుడూ కూడా విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించడంలో వెనకడుగు వేయొద్దని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సామాన్యుడిలా సత్య హెయిర్ స్టైల్స్ షాప్ లోకి శాసన సభ్యులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలో జెడ్పి బాలికోన్నత పాఠశాలలో కార్యక్రమం ముగించుకుని వస్తూ గురుబట్ల గూడెం రోడ్డులో ఉన్న నరం నాగరాజు నిర్వహిస్తున్న సత్య హెయిర్ స్టైల్ లో ఒక సాదాసీదా మనిషిగా అతి సామాన్యుడిలా శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆ షాపులోకి వెళ్లి షేవింగ్ చేయించుకుంటూ సరదాగా నాగరాజుతో ముచ్చటించారు, నేను తెలుసా? నా పరిపాల ఎలా ఉంది? చేస్తున్న పనులు ఎలా ఉన్నాయి ? కూటమి ప్రభుత్వం పట్ల సంతోషంగా ఉన్నావా? అని ఆ వ్యక్తిని అడిగినప్పుడు, ఎంతో సంతోషంగా నాగరాజు మీరు మాకు బాగా తెలుసు సార్ మీరు మేమందరం అభిమానించే శాసనసభ్యులు అని అలాగే మీరు చేస్తున్న పనులు ప్రతిరోజు ప్రత్యక్షంగా ,మీడియా లో చూస్తున్నామని, చాలా పనులు చేస్తున్నారని నిరంతర శ్రామికుడని, మీరు మా షాపుకు రావటం, మాతో కూర్చోవడం చాలా సంతోషంగా ఉందని కలలో కూడా ఊహించని విషయమని ఎంతో సంతోషపడ్డాడు, ఏదైనా సమస్య వచ్చినప్పుడు నేరుగా ఆయన కార్యాలయానికి రావచ్చు అని తెలియజేశారు.

## ?గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఏలూరు అభివృద్ధి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



– ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో? గంగానమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఏలూరు ఎంపీ.ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో జరుగుతున్న గంగానమ్మ జాతర ఉత్సవాల్లో గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారికి ముడుపులు కట్టే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ ఏలూరు ప్రజలను చల్లగా చూడాలని, సమృద్ధిగా పంటలు పండి రైతులు, విద్యా, ఉద్యోగ, వ్యాపారాలతో అన్ని వర్గాల ప్రజలూ సుఖ సంతోషాలతో జీవించేట్లు ఆశీర్వదించాల్సిందిగా అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఏలూరు ప్రజలు ఏడేళ్లకోసారి భక్తితో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకునే ఈ గంగానమ్మ జాతరలో ఈసారి తాను కూడా పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గంగానమ్మ ఆమ్మవారి ఆశీస్సులతో ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈ వేడుకలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య కూడా పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన కోటపాటి సుబ్బమ్మ టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో చేరిక

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ గురువారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చర్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సమక్షంలో ఆమె పార్టీలో చేరారు.గురువారం రాజంపేట టిడిపి కార్యాలయంలో ఆమెకు జగన్మోహన్ రాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీ లో చేరానని తెలిపారు.పార్టీ కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

## శింగరపాలెం శ్రీ కోదండ రామస్వామి ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

లింగసముద్రం, కే సురేష్(శుభోదయం న్యూస్):



లింగసముద్రం మండలం శింగరపాలెం గ్రామం లో జరిగిన శ్రీ కోదండరామస్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ గారు అయన వెంట లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్లు రెడ్డి మండల ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య రావలకొల్లు బ్రహ్మనందం గణేశం గంగిరెడ్డి, యరమాల నాగభూషణం తలపనేని గోపి కాపులూరి మధుసూదన్ కాలేషా మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డి వడ్డిపల్లి లో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం

వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా డక్కిలి మండలం మండలంలోని డి.వడ్డిపల్లి సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత ఏఎంసి మార్కెటింగ్ డైరెక్టర్, చింతమాను వెంకటపతి ఆధ్వర్యంలో అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడు తూ తమ కూటమి ప్రభుత్వం. రైతులకు సకాలంలో యూరియా అందించటం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

